| | |
|---|---|
| Test Paper : **II** | Test Booklet Serial No. : ____________________ |
| Test Subject : **POLITICAL SCIENCE** | OMR Sheet No. : ____________________ |
| Test Subject Code : **A-19-02** | Hall Ticket No. ☐☐☐☐☐☐☐☐☐ (Figures as per admission card) |

**Name & Signature of Invigilator**

Name : ______________________________ Signature : ______________________________

**Paper : II**
**Subject : POLITICAL SCIENCE**

Time : 1 Hour 15 Minutes Maximum Marks : 100

Number of Pages in this Booklet : 24 Number of Questions in this Booklet : **50**

**Instructions for the Candidates**

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example** : (A) (B) ● (D)
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

**అభ్యర్థులకు సూచనలు**

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము యాభై బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో **ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.**
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.
   **ఉదాహరణ :** (A) (B) ● (D)
   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ ప్రశ్నపత్రాన్ని మరియు OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్షపర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

# POLITICAL SCIENCE

## రాజనీతి శాస్త్రము

## Paper – II

పేపర్ – II

**1.** The four sciences which Kautilya discussed are

(A) Philosophy, Economics, Geography and Politics

(B) Politics, Political Economy, History and Ethics

(C) Philosophy, Sacred Canon, Political Economy and Politics

(D) Economics, Sacred Canon, History and Politics

**2.** This consists of two lists of statements, and the candidate has to match an item in one list with an item in the other by choosing the correct code.

| **List-I (International Relations Values)** | **List-II (International Relations Theories)** |
|---|---|
| I. Security, power politics, conflict and war | 1. International Society |
| II. Freedom, Co-operation, peace and progress | 2. International Political Economy |
| III. Order and Justice, rules and institutions | 3. Realism |
| IV. Welfare, wealth, poverty and equality | 4. Liberalism |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 2 | 4 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 3 | 4 | 1 | 2 |

**1.** కౌటిల్యుడు చర్చించిన నాలుగు శాస్త్రాలు

(A) తత్త్వశాస్త్రము, ఆర్థిక శాస్త్రము, భూగోళ శాస్త్రం,మరియు రాజనీతి శాస్త్రము

(B) రాజనీతిశాస్త్రము, రాజకీయ అర్థశాస్త్రం, చరిత్ర మరియు నీతి శాస్త్రం

(C) తత్వశాస్త్రము, పవిత్ర సూత్రాలు, రాజకీయ అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రము

(D) ఆర్థిక శాస్త్రము, పవిత్ర సూత్రాలు, చరిత్ర మరియు రాజనీతి శాస్త్రము

**2.** సరైన కోడును గుర్తించడంద్వారా ఒకటవ పట్టికలోని అంశాలను రెండవ పట్టికలోని అంశాలతో జత పరచండి.

| **పట్టిక ఒకటి (అంతర్జాతీయ సంబంధాల విలువలు)** | **పట్టికరెండు (అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంతాలు)** |
|---|---|
| I. భద్రత, శక్తి రాజకీయాలు, వైరుధ్యము మరియు యుద్ధము | 1. అంతర్జాతీయ సమాజం |
| II. స్వేచ్ఛ, సహకారము, శాంతి మరియు పురోగమనము | 2. అంతర్జాతీయ రాజకీయ అర్థ శాస్త్రం |
| III. క్రమపద్ధతి మరియు న్యాయం, నియమాలు మరియు సంస్థలు | 3. వాస్తవ వాదము |
| IV. సంక్షేమం, సంపద,బీదరికం మరియు సమానత్వము | 4. స్వేచ్ఛా వాదము |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 2 | 4 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 3 | 4 | 1 | 2 |

3. Match the items of List-**I** with the items of List-**II**, by choosing the correct code.

| **List-I** | **List-II** |
|---|---|
| I. Dwight Woldo | 1. *Ecology of Public Administration* |
| II. L. Urwick | 2. *Towards a New Public Administration* |
| III. Fred W. Riggs | 3. *Elements of Public Administration* |
| IV. Frank Marini | 4. *Public Administration in a Time of Turbulence* |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 2 | 3 |
| (B) | 4 | 3 | 1 | 2 |
| (C) | 3 | 1 | 2 | 4 |
| (D) | 2 | 3 | 4 | 1 |

3. సరియైనకోడును గుర్తించడముద్వారా పట్టిక ఒకటిలోని అంశాలను, రెండవ పట్టికలోని అంశాలతో జత పర్చండి.

| **పట్టిక ఒకటి** | **పట్టిక రెండు** |
|---|---|
| I. డ్వైట్‌వాల్డో | 1. ఎకాలజీ ఆఫ్ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ |
| II. ఎల్. ఉర్విక్ | 2. టూ వర్డ్స్ న్యూ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ |
| III. ఫ్రెడ్. డబ్ల్యు. రిగ్స్ | 3. ఎలిమెంట్స్ ఆఫ్ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ |
| IV. ఫ్రాంక్ మారిని | 4. పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ ఇన్ ఎ టైమ్ ఆఫ్ టర్బ్యులెన్స్ |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 2 | 3 |
| (B) | 4 | 3 | 1 | 2 |
| (C) | 3 | 1 | 2 | 4 |
| (D) | 2 | 3 | 4 | 1 |

**4.** This consists two lists of statements. Match an item in one list with an item in the other by choosing the correct code.

| **List-I (The Issue)** | **List-II (Tenets of Communitarianism)** |
|---|---|
| I. Chief Concern | 1. Society as a whole not individuals |
| II. Nature of reason | 2. Reason derived from concerns of social life |
| III. Role of the State | 3. Facilitate the emergence of good |
| IV. Basis of legitimacy | 4. Values of community life |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 2 | 3 | 1 |
| (B) | 2 | 1 | 3 | 4 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 3 | 4 | 2 | 1 |

**4.** సరియైనకోడును గుర్తించడముద్వారా లిస్ట్ ఒకటిలోని అంశాలను రెండవ లిస్ట్ లోని అంశాలతో జత పరచండి.

| **పట్టిక ఒకటి (అంశము)** | **పట్టిక రెండు (సముదాయవాద భావనలు)** |
|---|---|
| I. ప్రధాన అంశము (Concern) | 1. మొత్తము రాజ్యము, వ్యక్తులు కాదు. |
| II. వివేచన స్వభావము | 2. సామాజిక అంశాలలో (Concerns) నుండే వచ్చిన వివేచన |
| III. రాజ్యముయొక్క పాత్ర | 3. మంచి ఉద్భవించటానికి లేదా మంచి ఏదో తెలియటానికి దోహదపడుతుంది |
| IV. న్యాయ బద్ధత (legitamacy) కు ఆధారము | 4. సముదాయ జీవిత విలువలు |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 2 | 3 | 1 |
| (B) | 2 | 1 | 3 | 4 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 3 | 4 | 2 | 1 |

5. Who among the following said, "If this cannot be one world of peace, it cannot help being one world of war. Since peace is supposed to be indivisible, it follows that war is indivisible too" ?
   (A) Quincy Wright
   (B) Hans Morgenthau
   (C) Jawaharlal Nehru
   (D) George Kennan

6. Arrange the chronological order of publications of following books by choosing the correct code.
   I. *Theory of Justice*
   II. *Who Governs ?*
   III. *Liberalism, Community and Culture*
   IV. *Anarchy, State and Utopia*

   **Codes :**
   (A) III, II, IV, I     (B) I, IV, II, III
   (C) IV, II, III, I     (D) II, I, IV, III

7. Which one of the following is not related to Employee-Employer relations in India ?
   (A) The National Council
   (B) Whitley Councils
   (C) Staff Councils
   (D) Joint Consultative Machinery

8. The author of "*A Nation in the Making*" is:
   (A) Mahatma Gandhi
   (B) S N Banerjea
   (C) Aurobindo Ghosh
   (D) Dadabhai Naoroji

9. Which of the following are the principles of good governance ?
   I. Decentralization
   II. Transparency
   III. Command and control
   IV. Client orientation

   (A) I, III and IV     (B) I, II and IV
   (C) I, II and III     (D) II, III and IV

5. ''ఇది శాంతితో కూడిన ఒకే ప్రపంచం కాలేకపోతే, అప్పుడు యుద్ధంతో కూడిన ఒకే ప్రపంచం కాక తప్పదు. ఎందుకంటే శాంతి అవిభాజ్యము అని భావించినప్పుడు. యుద్ధం కూడా అవిభాజ్యమే అని భావించాలి'' క్రిందివారిలో ఈ మాటలు అన్నది ఎవరు ?
   (A) క్విన్సి రైట్
   (B) హాన్స్ మార్గెన్‌థూ
   (C) జవహర్‌లాల్ నెహ్రూ
   (D) జార్జి కెన్నన్

6. ప్రచురించబడిన సంవత్సరం ఆధారంగా ఈ క్రింది పుస్తకాల వరుసక్రమాన్ని సరియైన కోడును ఎంచుకోవడం ద్వారా గుర్తించండి.
   I. థియరీ ఆఫ్ జస్టిస్
   II. హు గవర్న్స
   III. లిబరలిసమ్, కమ్యూనిటి అండ్ కల్చర్
   IV. అనార్కి, స్టేట్ అండ్ యటోపియా

   **కోడ్స్ :**
   (A) III, II, IV, I     (B) I, IV, II, III
   (C) IV, II, III, I     (D) II, I, IV, III

7. క్రింది వానిలో ఒకటి భారతదేశంలో యజమాని ఉద్యోగి సంబంధాలకు సంబంధించినది కాదు. అదేమిటో గుర్తించండి
   (A) జాతీయ కౌన్సిల్
   (B) విట్లే కౌన్సిల్
   (C) స్టాఫ్ కౌన్సిల్
   (D) ఉమ్మడి సంప్రదింపుల యంత్రాంగం

8. ''ఏ నేషన్ ఇన్‌ది మేకింగ్'' పుస్తక రచయిత ఎవరు ?
   (A) మహాత్మాగాంధీ
   (B) ఎస్. ఎన్. బెనర్జియా
   (C) అరబిందో ఘోష్
   (D) దాదాభాయి నౌరోజీ

9. ఈ క్రింది వానిలో సుపరిపాలన సూత్రాలు ఏవి ?
   I. వికేంద్రీకరణ
   II. పారదర్శకత
   III. ఆజ్ఞ మరియు నియంత్రణ
   IV. సేవలు పొందే వారిపై దృష్టి

   (A) I, III మరియు IV     (B) I, II మరియు IV
   (C) I, II మరియు III     (D) II, III మరియు IV

**10.** The issue of electoral reforms was addressed by

I. Tarkunde Committee
II. Goswami Committee
III. Santhanam Committee
IV. Sachar Committee

**Codes :**

(A) I and III are correct
(B) I and II are correct
(C) I, II and IV are correct
(D) III and IV are correct

**11.** Arrange the following major events in Indian politics in chronological order of their occurrence

I. Declaration of emergency
II. Liberation of Bangla Desh by Indian Army
III. Nationalization of banks
IV. Birth of Bhartiya Janata Party

**Codes :**

(A) II, IV, I, III (B) IV, I, III, II
(C) I, III, IV, II (D) III, II, I, IV

**12.** The distinction between shopkeeper and warrior diplomacy was made by

(A) Harold Nicholson
(B) AFK Organski
(C) Harold Lasswell
(D) Quincy Right

**13.** Find the correct sequence of emergence of the following theories of organization by identifying the correct code.

I. Politics-Administration Dichotomy
II. Scientific Management Theory
III. Human Relations Theory
IV. New Public Administration

**Codes :**

(A) II, III, IV, I (B) I, II, III, IV
(C) II, I, IV, III (D) IV, III, II, I

**10.** ఎన్నికల సంస్కరణల అంశాన్ని ఏ కమిటి ప్రస్థావించింది ?

I. తార్కుండే కమిటి
II. గోస్వామీ కమిటి
III. సంతానం కమిటి
IV. సచార్ కమిటి

**కోడ్స్ :**

(A) I మరియు III సరైనవి
(B) I మరియు II సరైనవి
(C) I, II మరియు IV సరైనవి
(D) III మరియు IV సరైనవి

**11.** ఎప్పుడు జరిగినవి అనేదానిని ప్రాతిపదికగా తీసుకుని భారతరాజకీయాలకు సంబంధించిన క్రింది సంఘటనలను వరుస క్రమంలో గుర్తించండి

I. అత్యవసర పరిస్థితిని ఘోషించుట
II. భారతీయ సైన్యముచే బంగ్లాదేశ్ విమోచన
III. బ్యాంకులను జాతీయం చేయుట
IV. భారతీయ జనాతాపార్టీ పుట్టుక

**కోడ్స్ :**

(A) II, IV, I, III (B) IV, I, III, II
(C) I, III, IV, II (D) III, II, I, IV

**12.** షాప్ కీపర్ మరియు వారియర్ దౌత్యవిధానాలకు మధ్య ఉన్న తేడాను చెప్పినదెవరు ?

(A) హెరాల్డ్ నికల్సన్
(B) ఎ.ఎఫ్.కె. ఆర్గన్స్కి
(C) హెరాల్డ్ లాస్వెల్
(D) క్విన్సిరైట్

**13.** క్రింద పేర్కొన్న వ్యవస్థాసిద్ధంతాలు ఆవిర్భవించిన వరుస క్రమం ఏమిటో సరియైన కోడును ఎంపిక చేసుకోవడం ద్వారా తెలుపండి

I. పాలనా–రాజకీయ ద్విభాగత్వము
II. శాస్త్రీయ నిర్వహణ సిద్ధాంతము
III. మానవ సంబంధాల సిద్ధాంతము
IV. నూతన ప్రభుత్వపాలన

**కోడ్స్ :**

(A) II, III, IV, I (B) I, II, III, IV
(C) II, I, IV, III (D) IV, III, II, I

14. According to *Shantiparva*

I. There are two contracts leading to the origin of the State

II. The State emerges to protect the weak without divine grace

III. Divine authority provides additional support to the idea of contract

IV. People are authorised to rise armed rebellion against a dishonest king

**Codes :**

(A) I, II and III are correct

(B) II and IV are correct

(C) I, III and IV are correct

(D) All are correct

15. Given below are two statements, one labelled as Assertion (A), and the other labelled as Reason (R) .

**Assertion (A)** : Comparative politics needs to account for the collapse of apparently stable communist states and the consolidation of democracies in countries once beset by military regimes.

**Reason (R)** : An understanding of comparative politics makes the world less bewildering.

In the context of the above two statements which one of the following is correct ?

**Codes :**

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R is not the correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

14. శాంతి పర్వము ప్రకారము

I. రాజ్యావతరణకు రెండు ఒడంబడికలు దారి తీసినవి.

II. దైవకృపలేని బలహీనులను రక్షించటానికి రాజ్యము ఉద్భవించినది

III. ఒడంబడిక భావనకు దైవదత్తాధికారము అదనపు బలాన్ని ఇస్తుంది

IV. నీతి బాహ్యుడైన (dishonest) రాజుకు వ్యతిరేకంగా తిరుగు బాటు చేసే అధికారం ప్రజలకు ఇవ్వబడింది

**కోడ్స్ :**

(A) I, II మరియు III సరియైనవి

(B) II మరియు IV సరియైనవి

(C) I, III మరియు IV సరియైనవి

(D) అన్ని సరియైనవే

15. ఈ క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన Assertion (A), రెండవది హేతువు Reason (R) వీటిని దృష్టిలో పెట్టుకొని దిగువ నిచ్చిన కోడులలో సరియైన దానిని గుర్తింపుము

**ప్రతిపాదన (A)** : స్థిరంగా ఉన్నట్లు కన్పిస్తున్న కమ్యూనిస్ట్ రాజ్యాలు కుప్పకూలి పోవటానికి, ఒకప్పుడు మిలటరీ రాజ్యాలలో ప్రజాస్వామ్యం వెళ్ళూనటానికి తులనాత్మక రాజకీయాలు కారణము చెప్పవలసి ఉంటుంది.

**హేతువు (R)** : ప్రపంచాన్ని అర్థం చేసుకోవటంలో ఉన్న ఇబ్బందిని తులనాత్మక రాజకీయాల అవగాహన తగ్గిస్తుంది

**కోడ్స్ :**

(A) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A R కు సరియైన వివరణయే

(B) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ను వివరించటానికి R సరియైనదికాదు

(C) A వాస్తవం కాని R తప్పు

(D) A తప్పు కాని R వాస్తవం

16. Identify the branch of comparative politics which examines the formal and informal mechanisms by which political attitudes are inculcated ?

(A) Political culture
(B) Political modernization
(C) Political socialisation
(D) Political development

17. The classification of staff agencies into general staff, technical staff and auxiliary staff is opposed by

I. L.D. White  II. Pfiffner
III. Willoughby  IV. Henri Fayol

(A) I and III  (B) II and IV
(C) I and II  (D) III only

18. Given below are two statements, one labelled as Assertion (A), and the other labelled as Reason (R) .

**Assertion A**: No law, legal term or principle has a single, self-evident meaning.

**Reason R** : Judges impose meaning on law through a process of 'construction' that forces them to choose among a number of possible meanings.

In the context of above two statements, which one of the following is correct ?

**Codes :**

(A) Both A and R are true and R is the correct explanation of A
(B) Both A and R are true but R is not the correct explanation of A
(C) A is true but R is false
(D) A is false but R is true

16. రాజకీయ దృక్పథాలను పెంపొందించే లాంఛనప్రాయమైన లాంచనప్రాయంకాని పద్ధతులను (మెకానిజమ్స్) పరిశీలించే తులనాత్మక రాజకీయ విభాగం ఏమిటి ?

(A) రాజకీయ సంస్కృతి
(B) రాజకీయ ఆధునికీకరణ
(C) రాజకీయ సామాజికీకరణ
(D) రాజకీయ అభివృద్ధి

17. స్టాఫ్ ఏజన్సీలను సాధారణ స్టాఫ్ ఏజన్సీలుగా, సాంకేతిక స్టాఫ్ ఏజన్సీలుగా, అనుషంగిక స్టాఫ్ ఏజన్సీలుగా వర్గీకరించటాన్ని వ్యతిరేకించినది ఎవరు ?

I. ఎల్. డి. వైట్  II. ఫిఫ్నర్
III. విల్లోభి  IV. హెన్రీ ఫేయల్

(A) I మరియు III  (B) II మరియు IV
(C) I మరియు II  (D) III మాత్రమే

18. ఈ క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన (Assertion-A), రెండవది హేతువు (Reason-R) వీటిని దృష్టిలో పెట్టుకొని దిగువ నిచ్చిన కోడులలో సరియైన దానిని గుర్తింపుము

**ప్రతిపాదన (A)** : ఏ ఒక్క చట్టానికి గాని, న్యాయ సంబంధ పదానికి కాని లేదా సూత్రానికి గాని, స్వీయ విదితం, నిర్దిష్టం అయిన ఒకే ఒక్క అర్థం ఉండదు

**హేతువు (R)** : అనేక తగిన అర్థాల నుండి ఎంపిక చేసుకోవాల్సిన పరిస్థితిని బలవంతంగా కల్పించే 'కన్‌స్ట్రక్షన్' ప్రక్రియ ద్వారా న్యాయమూర్తులు ఒక అర్థాన్ని చట్టంపై మోపుతారు.

**కోడ్స్ :**

(A) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ని వివరించటానికి R సరైనదే
(B) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ని వివరించటానికి R సరియైనదికాదు
(C) A వాస్తవంకాని R తప్పు
(D) A తప్పుకాని R వాస్తవం

19. Identify the Pressure groups from the following.

I. Chambers of Commerce
II. Trade Unions
III. Service Clubs
IV. Civil Society Organizations

(A) I, II and IV (B) II, III and IV
(C) I, II, III and IV (D) I and IV

20. CTBT is an example of

(A) Total disarmament
(B) Quantitative disarmament
(C) Qualitative disarmament
(D) Comprehensive disarmament

21. The advocate of the systems analysis is

(A) Karl Marx
(B) David Easton
(C) Harold Lasswell
(D) S. E. Finer

22. Who is the author of the book, *A Guide to Diplomatic Practice* ?

(A) Harold Nicholson
(B) Trygvy Lie
(C) Ernest Satow
(D) Quincy Right

23. Which among the following is not an assumption of the International System according to the 'Structural Realists' ?

(A) Great powers are the main actors in world politics
(B) All States possess some offensive military capability
(C) States can be certain about the intentions of other States
(D) The main goal of States is survival

19. ఈ క్రింది వాటిలో ఒత్తిడి గణాలను గుర్తించండి

I. ఛాంబర్స్ ఆఫ్ కామర్స్
II. కార్మిక సంఘాలు
III. సర్వీస్ క్లబ్బులు
IV. పౌర సమాజసంస్థలు

(A) I, II మరియు IV (B) II, III మరియు IV
(C) I, II, III మరియు IV (D) I మరియు IV

20. CTBT దేనికి ఉదాహరణ ?

(A) సంపూర్ణ నిరాయుధీకరణకు
(B) పరిమాణాత్మక నిరాయుధీకరణకు
(C) గుణాత్మక నిరాయుధీకరణకు
(D) సమగ్ర నిరాయుధీకరణకు

21. వ్యవస్థల విశ్లేషణను ప్రతిపాదించినది

(A) కార్ల్ మార్క్స్
(B) డేవిడ్ ఈస్టన్
(C) హెరాల్డ్ లాస్వెల్
(D) ఎస్.ఇ. ఫైనర్

22. ''ఎ గైడ్ టు డిప్లొమాటిక్ ప్రాక్టీస్'' ను రచించినది ఎవరు ?

(A) హెరాల్డ్ నికల్సన్
(B) ట్రిగ్విలి
(C) ఎర్నెస్ట్ సాటోవ్
(D) క్విన్సీ రైట్

23. నిర్మితి యదార్థవాదుల దృష్టిలో ఈ క్రింది వాటిలో ఏది అంతర్జాతీయ వ్యవస్థయొక్క అభిమతం (ఎసమ్షన్) కాదు

(A) ప్రపంచ రాజకీయాలలో అగ్రరాజ్యాలప్రధాన పాత్రధారులు
(B) రాజ్యాలన్నీ దాడి చేయటానికి తగిన సైనిక శక్తిని కలిగి ఉంటాయి
(C) ఇతర రాజ్యాల ఆలోచనలు మిగిలిన రాజ్యాలకు ఖచ్చితంగా తెలుసు
(D) రాజ్యాలయొక్క ప్రధాన లక్ష్యం మనుగడలో కొనసాగటమే

24. Classical theory of organization is concerned with
(A) The developmental aspect
(B) The environment aspect
(C) Formulation of principles of organization
(D) Psychological aspects of human behavior

25. Which of the following statements are correct ?
I. Balwantrai Mehta Committee was appointed in 1957
II. Asok Mehta Committee submitted its report in 1977
III. G.V.K. Rao Committee submitted its report in 1986
IV. L.M. Singhvi Committee submitted its report in 1987

(A) I, II and III (B) I, II and IV
(C) I, III and IV (D) I and IV

26. Match the items in List-**I** with items in List-**II** by choosing the correct code.

| **List-I (Revival of Political Theory)** | **List-II (Name of Philosopher)** |
|---|---|
| I. Philosophical Analysis of experience | 1. Hannah Arendt |
| II. Search for uniformities has contributed to stereotyping | 2. Michael Oakeshott |
| III. Converting politics into administration is wrong | 3. Leo Strauss |
| IV. Value free approach is dogmatic theism | 4. Jouvenal |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 1 | 4 | 3 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 3 | 2 | 1 | 4 |

24. సాంప్రదాయ వ్యవస్థా సిద్ధాంతము యొక్క దృష్టి దీనిపై ఉంది
(A) అభివృద్ధి అంశము
(B) ఆవరణ అంశము
(C) వ్యవస్థా సూత్రాలను రూపొందించటం
(D) మానవ ప్రవర్తనయొక్క మానసిక అంశాలు

25. ఈ క్రింది వాటిలో ఏ ప్రకటనలు (స్టేట్మెంట్స్) సరియైనవి ?
I. బల్వంతరాయ్ మెహతా కమిటి 1957 లో నియమించ బడింది
II. అశోక్ మెహతా కమిటి 1977 లో తన నివేదికను సమర్పించింది
III. జి.వి.కె.రావు కమిటి 1986 లో తన నివేదికను సమర్పించింది
IV. ఎల్.ఎమ్. సింఘ్వి కమిటి 1987 లో తన నివేదికను సమర్పించింది

(A) I, II మరియు III (B) I, II మరియు IV
(C) I, III మరియు IV (D) I మరియు IV

26. సరియైన కోడును గుర్తించడంద్వారా పట్టిక ఒకటి లోని అంశాలను, రెండవ పట్టికలోని అంశాలతో జతపర్చండి.

| **పట్టిక-I (రాజకీయ సిద్ధాంత పునరుద్ధరణ)** | **పట్టిక-II (తత్వ వేత్త పేరు)** |
|---|---|
| I. అనుభవానికి తాత్విక విశ్లేషణ | 1. హెన్నా ఆర్న్‌డేట్ |
| II. సాదృశ్యమైన లక్షణాలకొరకు వెతుకులాట ఒకే విషయాన్ని పదే పదే చెప్పటానికి దారితీసింది | 2. మైఖేల్ ఓక్‌షాట్ |
| III. రాజకీయ శాస్త్రాన్ని పాలనా శాస్త్రంగా మార్చటం తప్పు | 3. లియో స్ట్రాస్ |
| IV. విలువల రాహిత్య దృక్పథము పిడివాద ఆస్తికవాదము | 4. జోవెనల్ |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 1 | 4 | 3 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 3 | 2 | 1 | 4 |

27. Which one of the following pair is incorrect about New Public Administration ?

(A) Relevance-Character of knowledge itself

(B) Values-Normative Concerns

(C) Social Equity-Enhancement of life opportunities

(D) Change-Working for powerful interests

28. This consists of two lists of statements, and the candidate has to match an item in one list with an item in the other by choosing the correct code.

| **List-I (Basic Features of Approaches)** | **List-II (Name of Approach)** |
|---|---|
| I. Study of formal legal rules | 1. Structural–Functionalism |
| II. Study of informal rules that govern institutions | 2. Institutionalism |
| III. Study of political systems in the broadest sense | 3. Political Culture |
| IV. Study of basic political attitudes of a population | 4. Neo-Institutionalism |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 4 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 1 | 2 | 3 | 4 |

27. నూతన ప్రభుత్వ పాలనా శాస్త్రాన్ని గురించి, ఈ క్రింది వాటిలో ఏ రెండు అంశాల కలయిక తప్పు ?

(A) విజ్ఞానం యొక్క సంగతిత్వ లక్షణము

(B) విలువలు–ప్రమాణాత్మక దృక్పథము

(C) సామజిక సమానత్వము–జీవన అవకాశాల పెంపుదల

(D) మార్పు–శక్తివంతమైన ప్రయోజనాల కొరకు ప్రయత్నము

28. సరియైన కోడును గుర్తించడంద్వారా పట్టిక ఒకటి లోని అంశాలను, రెండవ పట్టికలోని అంశాలతో జతపర్చండి.

| **పట్టిక ఒకటి (దృక్పథాల యొక్క మౌళిక లక్షణాలు)** | **పట్టిక రెండు (దృక్పథం యొక్క పేరు)** |
|---|---|
| I. లాంఛన ప్రాయమైన న్యాయ సూత్రాల అధ్యయనం | 1. నిర్మితి– విధుల సిద్ధాంతం |
| II. వ్యవస్థలను పాలించే లాంఛన ప్రాయంకాని నియమాల అధ్యయనం | 2. సంస్థాగత వాదం |
| III. విశాల దృక్పథంలో రాజకీయ వ్యవస్థల అధ్యయనం | 3. రాజకీయ సంస్కృతి |
| IV. ప్రజలయొక్క మౌళిక రాజకీయ ఆలోచనల అధ్యయనం | 4. నూతన సంస్థాగత వాదం |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 4 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 1 | 2 | 3 | 4 |

**29.** The first administrative theorist who gave a meaningful solution to the problem of communication is

(A) Taylor

(B) Barnard

(C) Fayol

(D) Simon

**30.** Which of the following are fundamental rights ?

I. Right to Freedom

II. Right to Property

III. Right to Religion

IV. Right to Equality

(A) I, II and IV

(B) I, III and IV

(C) I, II and III

(D) II, III and IV

**31.** Which one of the following is not associated with the ecological approach to the study of public administration ?

(A) Luther Gulick

(B) Robert Dahl

(C) John Gaus

(D) F.W. Riggs

**29.** ప్రసారానికి అర్థవంతమైన పరిష్కారాన్ని ఇచ్చిన మొదటి పాలనా సిద్ధాంత వేత్త

(A) టేలర్

(B) బర్నార్డ్

(C) ఫేయల్

(D) సైమన్

**30.** ఈ క్రింది వాటిలో ప్రాథమిక హక్కులు ఏవి ?

I. స్వేచ్ఛా హక్కు

II. ఆస్తి హక్కు

III. మతహక్కు

IV. సమానత్వ హక్కు

(A) I, II మరియు IV

(B) I, III మరియు IV

(C) I, II మరియు III

(D) II, III మరియు IV

**31.** క్రింది వానిలో ఆవరణ సిద్ధాంతంతో సంబంధం లేనివారు ఎవరు ?

(A) లూథర్ గలిక్

(B) రాబర్ట్ దాల్

(C) జాన్ గాస్

(D) ఎఫ్. డబ్ల్యు.రిగ్స్

**32.** Which one of the following Supreme Court judgements redefined Centre-State relations ?

(A) S.R. Bommai case

(B) Indra Sahney case

(C) Vaman Rao case

(D) I.R. Coelho case

**33.** Given below are two statements, one labelled as Assertion (A), and the other labelled as Reason (R).

**Assertion (A)**: The Constitution is the expression of the will of the people, so there must be a provision to change the Constitution after every ten or fifteen years.

**Reason (R)** : The Constitution is like any other law. It simply tells us what are the rules and regulations governing the government.

In the context of the above two statements, which one of the following is correct ?

**Codes :**

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R is not the correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

**32.** ఈ క్రింది వానిలో ఏ కేసులో సుప్రీంకోర్టు తీర్పు కేంద్ర–రాష్ట్ర సంబంధాలను పునర్ నిర్వచించింది ?

(A) S.R. బొమ్మయ్ కేసు

(B) ఇంద్ర సహానీ కేసు

(C) వామనరావు కేసు

(D) ఐ.ఆర్. కొయెల్‌హో కేసు

**33.** ఈ క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన (Assertion-A), రెండవది హేతువు (Reason-R) వీటిని దృష్టిలో పెట్టుకొని దిగువ నిచ్చిన కోడులలో సరియైన దానిని గుర్తింపుము

**ప్రతిపాదన (A)** : రాజ్యాంగం ప్రజల యొక్క ఆకాంక్షకు అక్షర రూపం. కాబట్టి ప్రతి పది లేదా పదిహేను సంవత్సరాల కొకసారి దానిని మార్చటానికి అవకాశం ఉండాలి

**హేతువు (R)** : రాజ్యాంగంకూడా ఇతర చట్టాల వంటిదే.ప్రభుత్వాన్ని,నియంత్రిస్తున్న నియమాలు, నిబంధనలు ఏమిటో మాత్రమే అది తెలియ చేస్తుంది.

**కోడ్స్ :**

(A) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ని వివరించటానికిR సరైనదే

(B) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ని వివరించటానికి R సరియైనదికాదు

(C) A వాస్తవంకాని R తప్పు

(D) A తప్పుకాని R వాస్తవం

**34.** This consists of two lists and the candidate has to match an item in one list with an item in the other by choosing the correct code.

| **List-I** (Main strands of Neoliberalism) | **List-II** (Features of main strands of Neoliberalism) |
|---|---|
| I. Sociological liberalism | 1. International institutions, regimes |
| II. Interdependence liberalism | 2. Cross border flows, common values |
| III. Institutional liberalism | 3. Liberal democracies live in peace with each other |
| IV. Republican liberalism | 4. Transactions stimulate cooperation |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 2 | 4 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 3 | 4 | 1 | 2 |

**34.** క్రింది వాటిలో సరియైన కోడును ఎంచుకొని పట్టిక ఒకటి లోని అంశాలను రెండవపట్టికతో జత పరచండి.

| **పట్టిక–I** (నూతన ఉదార వాదంలోని ప్రధాన భావనలు) | **పట్టిక-II** (ఆ ప్రధాన భావనల లక్షణాలు) |
|---|---|
| I. సామాజిక ఉదారవాదము | 1. అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వాలు |
| II. పరస్పరాధారిత ఉదారవాదము | 2. సరిహద్దులు దాటి వచ్చే భావాలు, ఉమ్మడి విలువలు |
| III. సంస్థాగత ఉదారవాదము | 3. ఉదారవాద ప్రజా స్వామ్యాలు ఒకదానితో ఒకటి శాంతియుతంగా ఉంటాయి |
| IV. రిపబ్లికన్ ఉదారవాదము | 4. మార్పిడులు సహకారాన్ని ప్రేరేపిస్తాయి |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 2 | 4 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 3 | 4 | 1 | 2 |

35. This consists of two lists of statements and the candidate has to match an item in one list with an item in the other by choosing the correct code.

| **List-I (Approaches to Study Indian Politics)** | **List-II (Name of Book and Author)** |
|---|---|
| I. Historical Approach | 1. *Parliament in India*, Morris Jones |
| II. Institutional Approach | 2. *The Integration of Indian States*, V.P. Menon |
| III. Legal Approach | 3. *The Modernity of Tradition,* Rudolphs, Lloyd and Susanne |
| IV. Politico-Sociological approach | 4. *The Republic of India*, Allen Gledhill |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 3 | 4 | 1 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 3 | 2 | 1 | 4 |

35. క్రింది వాటిలో సరియైన కోడును గుర్తించడం ద్వారా పట్టిక ఒకటి లోని అంశాలను రెండవపట్టికతో జత పరచండి.

| **పట్టిక-I (భారత రాజకీయాల అధ్యయనా నికి దృక్పథాలు)** | **పట్టిక-II (పుస్తకం పేరు, రచయిత పేరు)** |
|---|---|
| I. చారిత్రక దృక్పథం | 1. ''పార్లమెంట్ ఇన్ ఇండియా'', మోరిస్ జోన్స్ |
| II. సంస్థాగతదృక్పథం | 2. ''ద ఇంటి గ్రేషన్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్'' వి.పి. మీనన్ |
| III. న్యాయ దృక్పథం | 3. ''ద మోడర్నిటీ ఆఫ్ ట్రెడిషన్'' లాయడ్ రూడాల్ఫ్ మరియు సుసాన్ రూడాల్ఫ్స |
| IV. రాజకీయ-సామాజిక దృక్పథం | 4. ''ద రిపబ్లిక్ ఆఫ్ ఇండియా'' ఆలెన్ గ్లెడ్‌హిల్ |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 3 | 4 | 1 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 3 | 2 | 1 | 4 |

36. Given below are two statements, one labelled as Assertion (A), and the other labelled as Reason (R) .

In the context of the two statements identify the correct code.

**Assertion (A)** : 'Iron Law of Oligarchy' has proved that ultimate decision-making in all democratic organizations like political parties is done by a few leaders.

**Reason (R)** : Decision-making is a complex, contentions and prolonged deliberative process which delays actions and hence the need for a few to decide on behalf of many.

**Codes :**

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R is not the correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

37. Which of the following are features of Development Administration ?

I. Socioeconomic change

II. Goal orientation

III. Rule orientation

IV. Client orientation

(A) I, II and III

(B) I, III and IV

(C) I, II and IV

(D) II, III and IV

36. ఈ క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన (Assertion-A), రెండవది హేతువు (Reason-R) అని అంటారు. వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తింపుము

**ప్రతిపాదన (A)** : రాజకీయ పార్టీల వంటి అన్ని ప్రజాస్వామ్య సంస్థలలోనవా నిర్ణయీకరణ చివరకు కొద్దిమంది నాయకులే చేస్తారని "ఐరన్ లా ఆఫ్ ఆలిగార్కి" నిరూపించింది.

**హేతువు (R)** : నిర్ణయీకరణ అనేది సంక్లిష్టమయిన, పోటీతో కూడిన సదీర్ఘమయిన ప్రక్రియ కాబట్టి చర్యలు ఆలస్యం అవుతవా ఉంటాయి కాబట్టి ఎక్కువ మంది తరపున కొద్దిమందే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది

**కోడ్స్ :**

(A) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ని వివరించటానికిR సరైనది

(B) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ని వివరించటానికి R సరియైనదికాదు

(C) A వాస్తవంకాని R తప్పు

(D) A తప్పుకాని R వాస్తవం

37. ఈ క్రింది వానిలో అభివృద్ధి పాలన యొక్క లక్షణాలు ఏమిటి ?

I. సామాజిక ఆర్థిక మార్పు

II. లక్ష్య దృక్పథము

III. నియమ దృక్ఫథము

IV. ఆశ్రితుల దృక్పథము

(A) I, II మరియు III

(B) I, III మరియు IV

(C) I, II మరియు IV

(D) II, III మరియు IV

**38.** Given below are two statements, one labelled as Assertion (A), and the other labelled as Reason (R) .

In the context of these two statements which one of the codes given below is correct ?

**Assertion (A) :** The systems approach is also known as the "Situational Design Theory".

**Reason (R) :** It considers the informal relations and environment factors in addition to the formal structure of the organization.

**Codes :**

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true and R is not a correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

**38.** ఈ క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకదానిని ప్రతిపాదన (Assertion-A), రెండవ దానిని హేతువు (Reason-R) అని అంటారు. వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తింపుము

**ప్రతిపాదన (A)** : వ్యవస్థాదృక్పథాన్ని సందర్భాను సార సిద్ధాంతంగా కూడా పిలువబడుతుంది

**హేతువు (R)** : అది లాంఛనా ప్రాయమైన వ్యవస్థా నిర్మితితో పాటు, లాంఛన ప్రాయంకాని సంబంధాలను, ఆవరణ అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది

**కోడ్స్ :**

(A) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ని వివరించటానికిR సరైనదే

(B) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ని వివరించటానికి R సరియైనదికాదు

(C) A వాస్తవంకాని R తప్పు

(D) A తప్పుకాని R వాస్తవం

**39.** Match items in List-**I** with items in List-**II** by choosing the correct code.

| **List-I** (Name of Book) | **List-II** (Name of Author) |
|---|---|
| I. *What is to be done ?* | 1. Lenin |
| II. *Social Reform or Revolution* | 2. Mao Zedong |
| III. *On Contradiction* | 3. Rosa Luxemburg |
| IV. *Prison Notebooks* | 4. Gramsci |
| | 5. Marx |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 1 | 5 | 4 |
| (C) | 1 | 5 | 4 | 3 |
| (D) | 3 | 2 | 1 | 4 |

**40.** Which Indian economist was a member of the Brandt Commission constituted in 1977 to promote North-South dialogue ?

(A) Amartya Sen

(B) Manmohan Singh

(C) Subramaniam Swami

(D) L.K. Jha

**39.** సరియైన కోడును గుర్తించడం ద్వారా పట్టిక ఒకటిలోని అంశాలను రెండవ పట్టికలోని అంశాలతో జతపరచండి.

| **పట్టిక-I** (పుస్తకం పేరు) | **పట్టిక-II** (రచయితపేరు) |
|---|---|
| I. వాట్ ఈజ్ టుబి డన్ ? | 1. లెనిన్ |
| II. సోషల్ రిఫార్మ్ ఆర్ రివల్యూషన్ | 2. మావో జెడాంగ్ |
| III. ఆన్ కాన్‌ట్రడిక్షన్ | 3. రోజా లక్జెంబర్గ్ |
| IV. ప్రిజన్ నోట్ బుక్స్ | 4. గ్రామ్‌స్కి |
| | 5. మార్క్స్ |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 1 | 5 | 4 |
| (C) | 1 | 5 | 4 | 3 |
| (D) | 3 | 2 | 1 | 4 |

**40.** నార్త్–సౌత్ డైలాగ్ కు ప్రచారం లభించటానికి 1977 లో బ్రాండ్ కమీషన్ నియమించబడినప్పుడు దానిలో సభ్యుడిగా ఉన్న భారతీయుడు ఎవరు ?

(A) అమర్త్యసేన్

(B) మన్‌మోహన్ సింగ్

(C) సుబ్రమణ్యస్వామి

(D) ఎల్.కె. ఝా

**41.** Who, among the following, are the Extremists ?

I. Pherozeshah Mehta

II. Lala Lajpati Rai

III. Bal Gangadhar Tilak

IV. Bipin Chandra Pal

(A) II, III and IV (B) I, III and IV

(C) I, II and III (D) I, II, III and IV

**42.** Given below are two statements, one labelled as Assertion (A), and the other labelled as Reason (R) .

In the context of these two statements which one of the following codes is correct ?

**Assertion (A) :** New social movements have had positive and inclusive impact on the working of Indian Democracy.

**Reason (R) :** Democracy, though rule of all the people, often ends up being exclusive and dominant over the marginalized others.

**Codes :**

(A) Both A and R are false

(B) Both A and R are true and R is correct explanation of A

(C) A is false but R is true

(D) A is true but R is false

(A) Pitts India Act, 1784

(B) Indian Councils Act, 1861

(C) Charter Act, 1833

(D) Government of India Act, 1858

**41.** ఈ క్రింది వారిలో అతివాదులు ఎవరు ?

I. ఫిరోజ్‌షా మెహతా

II. లాలాలజపత్ రాయ్

III. బాలగంగాధర తిలక్

IV. బిపిన్‌చంద్ర పాల్

(A) II, III మరియు IV (B) I, III మరియు IV

(C) I, II మరియు III (D) I, II, III మరియు IV

**42.** ఈ క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన (Assertion-A), రెండవది హేతువు (Reason-R) ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తింపుము

**ప్రతిపాదన (A)** : భారత ప్రజాస్వామ్యం పై నూతన సామాజిక ఉద్యమాలు సకారాత్మక, అన్నిసమూహాలను ఇముడ్చుకొనే ప్రభావాన్ని కలిగి ఉన్నాయి

**హేతువు (R)** : ప్రజాస్వామ్యం ప్రజలపాలన అయినప్పటికి చాలా సందర్భాలలో సంఖ్యా పరంగా తక్కువ ఉన్నవారిపై ఆధిపత్యం చెలాయిస్తూ , కొన్ని సమూహాలను అభివృద్ధికి వెలుపల ఉంచటం జరుగుతుంది.

**కోడ్స్ :**

(A) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ని వివరించటానికిR సరైనదే

(B) A మరియు R రెండూ వాస్తవాలే, మరియు A ని వివరించటానికి R సరియైనదికాదు

(C) A వాస్తవంకాని R తప్పు

(D) A తప్పుకాని R వాస్తవం

**43.** ఏ చట్టం ద్వారా బెంగాల్ గవర్నర్ జనరల్, భారతదేశ గవర్నర్ జనరల్ అయ్యారు ?

(A) పిట్స్ ఇండియా చట్టం, 1784

(B) ఇండియన్ కౌన్సిల్స్ చట్టం, 1861

(C) ఛార్టర్ చట్టం, 1833

(D) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టం, 1858

44. Match the items of List-**I** with the items of List-**II** by identifying the correct code.

| **List-I** | **List-II** |
|---|---|
| I. Gabriel Almond | 1. *The Nerves of Government* |
| II. Karl Deutsch | 2. *The Politics of the Developing Areas* |
| III. Arthur Bentley | 3. *The Decision Process* |
| IV. Harold Lasswell | 4. *The Process of Government* |

**Codes** :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 2 | 1 | 4 | 3 |
| (B) | 4 | 1 | 3 | 2 |
| (C) | 1 | 3 | 4 | 2 |
| (D) | 3 | 1 | 2 | 4 |

45. The term 'blue helmet' is associated with which one of the following ?

(A) UN Peacekeeping Force
(B) Environmental Activist Group
(C) Fire Service Organisation
(D) International anti-terrorist squad

46. *The Power Elite* according to C. Wright Mills comprises of

(A) Big business, military and media
(B) Political cliques, media and bureaucracy
(C) Big business, political cliques and military
(D) Military, media and political cliques

44. సరియైన కోడును గుర్తించడముం ద్వారా పట్టిక ఒకటి లోని అంశాలను రెండవపట్టికతో జత పరచండి.

| **పట్టిక–I** | **పట్టిక-II** |
|---|---|
| I. గేబ్రియల్ ఆల్మండ్ | 1. ది నెర్వ్స్ ఆఫ్ గవర్న మెంట్ |
| II. కార్ల్ డూష్ | 2. ది పొలిటిక్స్ ఆఫ్ ది డెవలపింగ్ ఏరియాస్ |
| III. ఆర్థర్ బెంట్లె | 3. ది డెసిషన్ ప్రోసెస్ |
| IV. హెరాల్డ్ లాస్ వెల్ | 4. 'ది ప్రోసెస్ ఆఫ్ గవర్నమెంట్ |

కోడ్స్ :

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 2 | 1 | 4 | 3 |
| (B) | 4 | 1 | 3 | 2 |
| (C) | 1 | 3 | 4 | 2 |
| (D) | 3 | 1 | 2 | 4 |

45. ''బ్లూ హెల్మెట్'' అనే పదం ఈ క్రింది వానిలో దేనికి సంబంధించినది ?

(A) ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణ దళం
(B) పర్యావరణ యాక్టివిస్టుల సమూహం
(C) ఫైర్ సర్వీసు ఆర్గనైజేషన్
(D) అంతర్జాతీయ తీవ్రవాద–వ్యతిరేక దళం

46. సి. రైట్ మిల్స్ ప్రకారము అధికార శిష్టులలో ఈ క్రింది వారు భాగంగా ఉంటారు.

(A) బడావ్యాపారాలు, సైన్యం, ప్రసారమాధ్యమాలు
(B) రాజకీయ ముఠాలు, ప్రసారమాధ్యమాలు, ఉద్యోగిస్వామ్యం
(C) బడా వ్యాపారాలు, రాజకీయ ముఠాలు, సైన్యం
(D) సైన్యం, ప్రసార మాధ్యమాలు, రాజకీయ ముఠాలు

Read the passage below and answer the questions **47**-**50** based on your understanding of the passage.

Every State is a community of some kind, and every community is established with a view to some good; for mankind always act in order to obtain that which they think good. But, if all communities aim at some good, the State or political community, which is the highest of all, and which embraces all the rest, aims at good in a greater degree than any other, and at the highest good.

Some people think that the qualifications of a stetesman, king, householder, and master are the same, and that they differ, not in kind, but only in the number of their subjects. For example, the ruler over a few is called a master; over more, the manager of a household; over a still larger number, a statesman or king, as if there were no difference between a great household and a small State. The distinction which is made between the king and the stateman is as follows : When the government is personal, the ruler is a king; when, according to the rules of the political science, the citizens rule and are ruled in turn, then he is called a stateman.

But all this is a mistake; for Governments differ in kind, as will be evident to any one who considers the matter according to the method which has hitherto guided us. As in other departments of science, so in politics, the compound should always be resolved into the simple elements or least parts of the whole. We

ఈ క్రింది పాసేజ్‌ని చదివి, అవగాహన చేసుకొనండి తరువాత **47**నుండి **50** వరకు ఉన్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

రాజ్యం ఒక విధమైన సమూహామే మరియు ప్రతి సమూహము ఏదో ఒక మేలు (good) పొందటానికి ఏర్పాటు చేయ బడుతుంది. ఎందుకంటే, మానవ జాతి ఎల్లప్పుడు వారికి ఏది మేలు అని అనుకుంటారో అదే విధంగా ప్రవరిస్తారు. మానవ సమూహాలన్నీ మేలు కోరుకుంటే ; అన్ని సమూహాలకన్నా పెద్దదైన, అన్ని సమూహాలను తనలో ఇముడ్చుకునే రాజ్యము చాలా గొప్ప మేలును(highest good) సాధించటం తన లక్ష్యంగా పెట్టుకుంటుంది, దీనిని అత్యుత్తమ మేలు అనవచ్చు. రాజనీతిజ్ఞుడు (stetesman) రాజు, గృహస్తు, యజమాని లక్షణాలన్నీ ఒకే విధమైనవని కొందరు భావిస్తారు. వారి ఆధీనంలో ఉన్న ప్రజల సంఖ్యలో మార్పు ఉంటుంది తప్పా, వారి లక్షణాలలో మాత్రం మార్పు ఉండదని వారు భావిస్తారు. ఉదాహరణగా చెప్పాలంటే వీరిఅభిప్రాయంలో కొందరినే పాలిస్తే అతను యజమాని ; అంత కన్నా ఎక్కువ మంది ఉన్న గృహ సభ్యులను పాలిస్తే గృహయాజమాని ; ఇంకా ఎక్కువ మందిని పాలిస్తే రాజు లేదా రాజనీతిజ్ఞుడు. చాలా పెద్ద గృహానికి, చాలా చిన్న రాజ్యానికి ఏమీ తేడా లేదన్నట్లుగా వీరు భావిస్తారు. కాని, రాజుకి, రాజనీతిజ్ఞుడికి మధ్య ఉన్న తేడా ఈక్రింది విధంగా ఉంటుంది. ప్రభుత్వం ఒక వ్యక్తికి సంబంధించింది అయితే పాలకుడినిరాజు అని అంటావము రాజనీతిశాస్త్ర నియమాలననుసరించి, పౌరులు తామే పాలకులు, పాలితులు, అయితే, అప్పుడు పాలకుడిని రాజనీతిజ్ఞుడు అని అంటాము.

ఇదంతా పొరపాటే. ఎందుకంటే ప్రభుత్వాలు లక్షణాల రీత్యా మారుతూ ఉంటాయి. ఇప్పటిదాకా మనకు మార్గదర్శకంగా ఉన్న పద్ధతిని గమనికలోకి తీసుకుంటే ఈ విషయం మనకు అర్థం అవుతుంది. ఇతర శాస్త్రాలలో వలే రాజనీతిలో కూడా ఒక మిశ్రమాన్ని లేదా సంపూర్ణాన్ని (whole) దాని అతి చిన్న, లేదా మౌలిక

must therefore look at the elements of which the State is composed, in order that we may see in what the dfifferent kinds of rule differ from one another, and whether any scientific result can be attained about each one of them.

**47.** Every Community is established for

(A) Social compulsion

(B) Good

(C) Security

(D) Fulfilling social desires

**48.** The State aims at

(A) Law and order

(B) Distribution

(C) Highest good

(D) Taxation

**49.** When the citizens rule and are ruled, the head is called

(A) King

(B) Head

(C) Emperor

(D) Statesman

**50.** If the compound or whole is to be understood

(A) The compound or whole is to be understood

(B) Its major part has to be studied

(C) It has to be divided into its least parts

(D) It has to be compared

భాగాలుగా విడదీయాలి.ఒక రకమైన పాలన నుండి, మరొక రకమైన పాలన ఎలా భిన్నంగా ఉంటుందో అర్థం కావాలన్నా, ప్రతి పాలన గురించి శాస్త్రీయ ఫలితాన్ని పొందాలన్నా రాజ్యము అనే మిశ్రమంలో ఉన్న అతి చిన్న భాగాలు ఏమిటో చూడాలి.

**47.** ప్రతి సమూహము కొరకు ఏర్పాటు చేయబడుతుంది

(A) సామాజక అనివార్యత

(B) మేలు

(C) రక్షణ

(D) సామాజిక కోరిక తీరడం

**48.** రాజ్యము దేనిని లక్ష్యము (aim) గా చేసుకుంటుంది

(A) శాంతి భద్రతలు

(B) పంపిణి

(C) అత్యున్నత మేలు

(D) పన్నుల విధింపు

**49.** ప్రజలే పాలితులు మరియు పాలకులు అయితే పాలకుడిని ఏమంటారు ?

(A) రాజు

(B) పెద్ద

(C) చక్రవర్తి

(D) రాజనీతిజ్ఞుడు

**50.** ఒక మిశ్రమాన్ని లేదా సంపూర్ణాన్ని అర్థం చేసుకోవాలంటే

(A) మొత్తం మిశ్రమాన్ని లేదా సంపూర్ణాన్ని అర్థం చేసుకోవాలి

(B) దాని అతి పెద్ద భాగాన్ని అర్థం చేసుకోవాలి

(C) మిశ్రమాన్ని లేదా సంపూర్ణాన్ని అతిచిన్న భాగాలుగా లేదా మౌలిక భాగాలుగా విడదీయాలి.

(D) దాన్ని తులానాత్మకంగా పరిశీలించాలి.

**Space for Rough Work**